క్లుప్తంగా

వాలీబాల్ క్రీడలో విద్యార్థుల ప్రతిభ

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాటాపూర్‌లోని జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం సుధాకర్ శుక్రవారం తెలిపారు. జిల్లాలోని వెంకటపూర్ మండలంలోని పాలంపేటలో నిర్వహించిన వాలీబాల్ అండర్ 14 విభాగం సెలక్షన్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న గొప్ప వినయ్, జశ్వంత్ ప్రతిభ చాటి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయను హెచ్ఎం సుధాకర్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సక్రు నాయక్, అక్బర్ పాషా, జీవన్ లాల్, వెంకటేష్, పాపారావు, రాజేష్, శ్రీదేవి, జైపాల్, సామ్సన్ , సమ్మయ్య, మోహన్ పాల్గొన్నారు.

ఆర్టీఓకు సన్మానం



ములుగు రూరల్: ఆర్టీఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించి శ్రీనివాస్‌ను బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు శుక్రవారం ఆర్టీఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేష్, హరీష్, కృష్ణమూర్తి, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంబురాలు



కాటారం : రాష్ట్ర ప్రభుత్వం యాదవుల అతి పెద్ద పండుగ అయిన సదర్‌ను రాష్ట్ర అధికార పండుగగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో యాదవులు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ప్రధాన కూడలిలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్‌తో కూడిన చిత్రపటానికి యాదవ సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. యాదవులు బాణసంచాపేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు సందనవేన మహేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ సదర్ పండుగను రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లోనే కాకుండా గ్రామగ్రామాన ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సదర్ పండుగకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య యాదవ్, బోయిని రాజన్న, కొడారి చి న్నమల్లు, లింగన్న, రాజ్‌కుమార్, ఐలయ్య, ల చ్చన్న, నవీన్, రాజన్న, సతీశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వరికోతలు

మంగపేట: మండలంలో వారం రోజుల నుంచి అక్కడక్కడ వరికోతలు ప్రారంభం కాగా రెండు రోజుల నుంచి పలు గ్రామాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వానాకాలం ప్రారంభంలో బోరుబావుల కింద ముందుగా వరినార్లు పోసిన రైతులు జులై నెల చివరి వారంలోనే నాట్లు వేశారు. ముందుగా నాట్లు వేసిన వరి కోతదశకు చేరుకోవడంతో రైతులు హార్వెస్టర్లతో వరికోతలు ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 25 నుంచి 30 వేల ఎకరాల్లో వరిపంట సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెపుతున్నా అదనంగా మరో 15 నుంచి 20 వేల వరకు వరిపంట సాగుచేసినట్లు సమాచారం. వానాకాలం సీజన్‌లో ఆలస్యంగా వర్షాలు పడినప్పటికీ మల్లూరు మధ్యతరహా ప్రాజెక్టు, మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలోని చెరువులు, కుంటల్లోకి భారీగా వరద నీరు చేరడంతో మత్తడి పోశాయి. దీంతో ప్రాజెక్టు, చెరువులు, కుంటల ఆయకట్టులో సాగు చేసిన పంటకు సరిపడ సాగునీరు అందింది. దీంతో రైతులు ఆశించిన మేర పంట దిగుబడి వచ్చే అవకాశం ఉంది. అలాగే సన్న



బోరునర్సాపురంలో వరి కోస్తున్న ట్రాక్‌మిషన్

రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,320 మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఇప్పటికే రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చేతికి అందవచ్చిన పంటను కోయించేందుకు రైతులు వరికోత యంత్రాల యజమానులను ఆశ్రయిస్తున్నారు. టైర్లతో నడిచే హార్వెస్టర్‌కు ఎకరాకు రూ.2500, నీళ్ల, బురదలో నడిచే ట్రాక్‌మిషన్‌కు రూ.3500 చెల్లించి వరికోతలు కోయిస్తున్నారు.

రైతులకు మేలు చేసేలా ఉండాలి



వాజేడు: మాట్లాడుతున్న తహసీల్దార్



వెంకటాపురం(కె)లో..

వాజేడు: వరి కోత యంత్రాలు రైతులకు మేలు చేసేలా ఉపయోగపడాలని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సై రుద్రారపు హరికృష్ణ, సొసైటీ సెక్రెటరీ సత్యనారాయణ, డీటీ రాహుల్ చంద్ర వర్మ, ఏఈఓల ఆధ్వర్యంలో వరికోత యంత్రాల ఓనర్లు, డ్రైవర్లతో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి కోత కోసే సమయంలో హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్లు ఆర్ఎఫ్ఎమ్ (రెవల్యూషన్ ఫర్ మినట్స్) తక్కువగా పెడుతుండంతో తాలు ఎక్కువగా వస్తుందన్నారు. అలా కాకుండా ఆర్ఎఫ్ఎమ్‌ను 18 నుంచి 20 వరకు పెంచాలని ఆదేశించారు. అలా చేస్తే తాలు రాదని దాని మూలంగా రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు.

హార్వెస్టర్ యజమానులతో సమావేశం

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వరికోతమిషన్ యజమానులతో మండల అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంత్రాలతో వరి కోసినందుకు టైర్ బండికి ఎకరాకు రూ.2,200, చైన్ మిషన్‌కు గంటలకు రూ.3,000 తీసుకునే విధంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్సై కొప్పుల తిరుపతి రావు, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఏఈఓ శ్యామ్ తదితరులు ఉన్నారు.

దొంగల ముఠా అరెస్ట్

వెంకటాపురం(కె): మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడిన ముఠాను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సీఐ బండారి కుమార్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. గురువారం స్థానిక పెట్రోల్‌బంక్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై నూగూరు వైపు నుంచి మండల కేంద్రానికి వస్తూ పోలీసులను చూసి బైక్‌ను వెనక్కొ తిప్పుకొని పారిపోయేందుకు ప్రయత్నించారు. గమనించిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న వారిని విచారించగా ఏటూరునాగారం మండలం రామన్నగూడెనికి చెందిన జూపాక ప్రశాంత్, ఖానాపురం మండలం కల్తీ రాజు, ఖమ్మం జిల్లాకు చెందిన గార ప్రవీణ్‌లుగా గుర్తించినట్లు తెలిపారు. వారి నుంచి బంగారు చెవికమ్మలు, ఇంటి తాళాలు పగల గొట్టేందుకు ఉపయోగించే ఐరన్‌రాడ్, మొబైల్‌ఫోన్, బంగారపు రింగులు, వెండి పట్టీలు హీరో హోండా స్పెండర్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

వీల్ చైర్ అందజేత



వీల్ చైర్ అందజేస్తున్న పాయం రమణ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన బొల్లే లాస్యకు శుక్రవారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పాయం రమణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శశికుమార్, రంజిత్, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాశ్, సన్ని, మద్దుకూరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సమగ్ర సర్వేకు సహకరించాలి

గోవిందరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ జవహర్ రెడ్డి అన్నారు. కులగణన సర్వేలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ముందస్తుగా ఇంటింటికీ కుటుంబాల ఆధారాల కోసం స్టిక్కర్లు వేసిన ఎన్యుమరేటర్ల పనితీరును పరిశీలిస్తూ కుటుంబ యజమానులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. నేటి(శనివారం) నుంచి ప్రారంభమయ్యే కులగణన సర్వేలో ఇంటికి వచ్చే అధికారులకు ఇంటి యజమానులు సహకరించాలి అని, వారు అడిగే అన్ని ప్రశ్నలకు వివరాలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శరత్ బాబు, పంచాయతీ కార్యదర్శి చుంచు భారతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ జవహర్ రెడ్డి

విద్యార్థులకు గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ

వెంకటాపురం(కె) : మండలంలోని టేకులబోరు, మంగవాయి, ముకునూరుపాలెం, ఆలుబాక, మొర్రవానిగూడెం, ఎదిర గ్రామాల్లోని నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో 600 మందికి గిఫ్ట్ ప్యాకెట్లను శుక్రవారం అందజేశారు. గిఫ్ట్‌లో పెన్నులు, టూత్ పేస్టుల, సబ్బులు, హార్లిక్స్ తదితర వస్తులవులను ఉన్నాయన్నారు. కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇన్‌చార్జ్‌లు మొర్రం రాజేష్, పున్నం ఆంజనేయులు, కనితి ముత్తయ్య, జయరాజు, సాధన, సంతోష్, స్వప్న, మురళీకృష్ణ రెడ్డి, సతీష్, తదితరులు ఉన్నారు.



గిఫ్ట్ ప్యాకెట్లను అందజేస్తున్న సంస్థ సభ్యులు

ట్రస్ట్ ద్వారా ఫారాల పంపిణీ



సర్వే ఫారాలను అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఏటూరునాగారం: ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై పీఆర్‌ఆర్ యూనిటీ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నమూనా ఫారాలను ప్రజలకు అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు మడుగూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా పంపిణీ చేశారు. సర్వేలో ఇంటింటికి వచ్చి వివరాలు నమోదు చేసుకుని ఎన్యుమరేటర్లకు అవసరమైన వివరాలను సకాలంలో అందించే విషయంపై ప్రజలకు ఈ ఫారం ద్వారా అవగాహన కల్పించామన్నారు. మండల కేంద్రంతో పాటు చిన్నబోయినపల్లి, గోగుపల్లి, శివాపూర్, రామన్నగూడెం, రాంనగర్, రొయ్యూరు, శంకరాజుపల్లి గ్రామాల్లో పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో భిక్షపతి, పాలకుర్తి శ్రీనివాస్, వెలకుర్తి శ్రీనివాస్, మడుగూరి శ్రీనివాస్, శంకర్, శివ పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

వెంకటాపురం(ఎం): విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి పేర్కొన్నారు. వసతి గృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడంతో శుక్రవారం మండల కేంద్రంలోని మైనారిటీ కళాశాలలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిల్కూరి అయిలయ్య, చెన్నోజు సూర్యనారాయణ, బానోతు భాస్కర్, జంగిలి రవి, చెన్నోజు శ్రీనివాస్, జాకీర్, గోల్లెన వెంకటేష్, అన్నబోయిన రాజు, గడ్డమీది ప్రమోద్, రెడ్డి ఎల్లయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యార్థులు

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈ వెంకట్‌రెడ్డి

ములుగు రూరల్: విద్యుత్ ప్రమాదాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని విద్యుత్‌శాఖ ఏఈ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాశిందేవిపేటలో పొలంబాట కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అనంతరం 10 మంది రైతులకు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను అమర్చారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ హరీష్, ఎల్ఐ రాంధన్, లైన్‌మెన్ జీవన్, ఏఎల్ఎం రాజేశ్వర్‌రావు, గణేష్, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



మంగపేట: నగదు అందజేస్తున్న స్నేహితులు



కన్నాయిగూడెంలో..

మంగపేట: మండలంలోని బోరునర్సాపురానికి చెందిన గార మహేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మృతుడి స్నేహితులు స్నేహితులు రూ.7000 నగదు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. సుంకోజు ప్రశాంత్, గణేష్, గంప రవితేజతో పాటు పదోతరగతి కలిసి చదువుకున్న స్నేహితులు ఉన్నారు.

కన్నాయిగూడెం: మండల పరిధిలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మి ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. నాయకులు అప్సర్ పాషా, రాజబాబు, పెద్ద మల్లయ్య భిక్షపతి, బాణయ్య తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు



ములుగు: ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



గోవిందరావుపేట: స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. - సాక్షి నెట్‌వర్క్



మంగపేట: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వెంకటాపురం(ఎం)లో..



వాజేడులో..



వెంకటాపురం(కె)లో..

ఓటరుగా నమోదు చేసుకోవాలి

గోవిందరావుపేట/వాజేడు/వెంకటాపురం(కె): 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని గోవిందరావుపేట, వాజేడు, వెంకటాపురం(కె) తహసీల్దార్లు సృజన్‌కుమార్, వీరభద్ర ప్రసాద్, లక్ష్మీరాజయ్య శుక్రవారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. నేడు(శనివారం), రేపు (ఆదివారం) ఓటరు నమోదు కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాల్లో పేరు తొలగించాలన్నా, నమోదు చేయాలన్నా, ఇంటి పేరు మార్పు, భర్త పేరు, వయస్సు మార్పు చేసుకోవాలనుకునే వారు స్థానిక పోలింగ్ కేంద్రంలో బీఎల్ఓలకు అందించాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కాటారం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో షటిల్ టోర్నమెంట్ పోటీలను ఆయన నిర్వహించారు. కాలనీ యువత ఉత్సాహంగా టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.. యువత మద్యం, డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని క్రీడా పోటీల్లో పాల్గొంటే ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ములుగు రూరల్: స్థానిక బాలికల ఉన్నత పాఠశాల, జంగాలపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ నాప్కిన్స్, డెటాల్ సోప్‌లను అందజేశారు. శుక్రవారం సంస్థ సభ్యుడు తేజావత్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులందరికీ నాప్కిన్స్ అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సద్దాం హుస్సేన్, ముఖేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు నాప్కిన్స్ అందజేస్తున్న జనని ఫౌండేషన్ సభ్యులు

సీసీ కెమెరాలతో భద్రత

టేకుమట్ల: గ్రామ కూడలీలతో పాటు, ప్రతీ వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత సాధ్యమని ఏఎస్సై పింగిళి అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని ద్వారకపేటలో సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా వంద మందితో సమానమన్నారు. ఎక్కడైనా చోరీ, ప్రమాదం సంభవించినా కేసును సులభంగా ఛేదించే అవకాశం ఉంటుందన్నారు.

పార్టీ సభ్యత్వాల్లో మొదటి స్థానం

ములుగు రూరల్: బీజేపీ సభ్యత్వాల్లో ములుగు నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండడం చాలా గర్వకారణమని ఆ పార్టీ జిల్లా ఎన్నిక రిటర్నింగ్ అధికారి డాక్టర్ పెసర్ విజయచందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి విజయచందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సభ్యత్వ సేకరణలో సహకరించిన నాయకలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 15 నుంచి 25 వరకు పార్టీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా బూత్ అధ్యక్షుల ఎన్నికలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, జిలా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, ప్రభాకర్, జాడి వెంకట్, భూక్య జవహర్‌లాల్ నెహ్రూ, ఒమ్రా, రాజుకుమార్, విశ్వనాథ్, రమేష్, నాగరాజు, రవి రెడ్డి, రాజశేకర్, మల్లేష్, మురళి, సత్యనారయణ, బుచ్చయ్య, హరీష్, రాంభీ, సంతోష్, వీరన్, సాంబయ్య, నవీన్, జాని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయ్ చందర్ రెడ్డి

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మంగపేట: మండలంలోని కమలాపురం, మల్లూరు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మెయింటెనెన్స్‌లో భాగంగా నేడు(శనివారం) ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ పుల్సం నాగేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా మండల కేంద్రం పరిధిలోని మంగపేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

కన్నాయిగూడెం: మండలంలోని విద్యుత్ సబ్‌స్టేసన్ మరమ్మతుల నేపథ్యంలో నేడు(శనివారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి మండల ప్రజలు సహకరించాలని కోరారు.